యుగోస్లేవియా కథ.

# కాప్టెన్

గడచిన కాలంనాటి నా ఒక్కని మధుర స్వప్నటుబు మాత్రమే గాదు, వాస్తవానికి ప్రతి మానవుని కలలు కూడా వివిధ్రాయుభూతుల సమ్మేళనమే. ఆ విహారాలు.... అకారణంగా చెదిరిపోతున్న పొగమంచు దొంతరలు...ఓపవనిలో ఒకటి చొప్పునపోతున్న సిరి మబ్బులు చివరికి అస్పష్టమైపోయే దృశ్యాలు మరి లేవు.

వుంటంతో అలసటతో తొలకరించి నిదురలేచి కనులువిప్పి చూడగానే క్షణంలోనే అదృశ్యమయ్యే కలం లెరటిక కన్పించవు.

ఆ స్వప్నజగత్తుకే, ఆ భయంకరారణ్యంలోని పిశాచాల సమీపానికే ఆ నరకానికే, ఆ దయ్యం తీసు కొనిపోవుగాక.

నేను కంటున్న కలలుగాని, మీరు కంటున్న స్వప్నాలు గాని నిజానికి నిజమైన నీడలు. అవి భయానకమైన వైనా, అతి చిత్రమైనవైనా, వికలములైనా వాటిలో వాస్తవం వుంది. ఆ సత్యాన్ని గుర్తించినప్పుడు మీ గుండెలు బరువుతో క్రుంగిపోతాయి.

అది శరత్ప్రభాతం. ఉదయ కిరణాలలో పర్వత శిఖరాగ్రాన రాత్రి కురిసిన మంచు తళతళలాడు తున్నది. ఆ కొండ కప్పుకొన్న హేమంత చేలాంచ లం నేత వెలిసిపోయున్నది. నిశ్శబ్ద గగన పథంలో భానుని రాకకై నిరీక్షిస్తున్నవి ఉదయతారకలు.

నేనొక గవాక్షంగుండా చూస్తున్నాను. ఆ కిటికీ తుడిచి ఎన్నాళ్ళైందో! ముసుగులోనుండి చూచి నట్లు అస్పష్టంగా కన్పిస్తోంది ప్రకృతి. ప్రశాంత ప్రభాతం గనుక ప్రతి పలుకూ విన్పిస్తోంది స్ఫుటంగా.

అరడుగు ప్రమాణం నల్లని బంకమట్టితో పేరు కునిపోయుండా మైదానం. మధ్య శేళ్ళ చెట్లు నిటా రుగా నిలబడ్డాయి. అవి కూడా దుమ్ముతో నిండి పోయినవి. ఆ చెట్ల క్రిందనే వణుకు పుట్టించే చలినీ, అలసటనూ సరకు గొనని ఒక గుర్రం కళ్ళాన్ని పట్టుకొని నిలబడ్డాడొక సైనికుడు. మరో గంటలో కదన భూమికి తరలడానికి సిద్ధంగా వున్న ఒక సైనిక శ్రేణి నిలబడి ఉంది అతని కెదురుగా. ఆ సైనికులం దరూ శిలా ప్రతిమల్లా నిలబడ్డారు. ఏ ఒక్కరి నేత్రాలూ చలించడంలేదు. వారి బక్క పలచని శరీ రాలు వారి భుజాలపైనున్న బరువులతో వాలిపోతున్న ట్లున్నాయి. అలాంటి సుందరమైన దృశ్యాన్ని అంతవరకూ చూచి వుండలేదు. వారి ముఖాలు పసి బిడ్డల ముఖపద్మాలవలె కాంతులీనుతున్నాయి. ఉదయ భాస్కరుని స్వర్ణ కిరణాలలో ప్రవహించే ఏ మంచు సెలయేటిలోనో జలకమాడి వచ్చినట్లు పరిశుభ్రంగా కన్పిస్తున్నారా సైనికులు. మంచు ముత్యాలవలె మెరిసిపోతున్న వారి వయసాల దృక్కులు ఏ సౌందర్య స్వప్న సీమనో కంటున్నట్లు కన్పించినా అవి తమ్ము నిశ్చబ్దంగా పరీక్షిస్తున్న సైనికాధికారి మీదకే కేంద్రీకరించబడినవి.

ఆ కేప్టెన్ చాలా పొడుగరి. భుజాల మీదుగా ఓ గడియారం వ్రేలాడుతోంది. ఆ సన్నని కదుళ్ల లాంటి కాళ్ళు, వంకర తిరిగి గోళ్ళలాగా తోడు గుర్లో ఎముకలై కన్పిస్తున్న చేతులు. ఒకదు చేతి కర్రను వూనుకొంటూ నడుస్తున్నాడు. అతని ముఖాన్ని నేను సరిగా చూడలేదు. అతని వెనుకే నడుస్తున్నాడొక యువకుడు. అతని వాలకాన్ని చూస్తే విముక్తి ఎప్పుడా అన్నట్లున్నట్లు తోచినా విధికి కట్టుబడాలనే నిశ్చలత కన్పిస్తుందతనిలో.

# ఇవాన్ కొంకర్

కేప్టెన్ మరొకసారి సైనికులను పరీక్షించ డానికి ప్రారంభించాడు. ఆ వరుసలో తొలి సైనికుని ముందు నిలబడ్డాడు. ఆ సైనికుడు కేప్టెన్‌వంక చూశాడు. ఆ చూపులో అవ్యక్తమైన ఆవేదన కన్పిస్తోంది. కేప్టెన్ సూటిగా రెండడుగులు ముం దుకువేసి ప్రశ్నించాడు.

"నీ పేరేమి-?"

ఆ బాలుడు పేరు చెప్పేడు. నా హృదయాన్ని వరో పిండుతున్నట్లనిపించింది. నాకుతెలుసు. అతని హృదయం గాయపడి వుందని నేననుకొన్నాను.

"వృద్ధులకంటే తెలివైన పిల్లవాడవు. నీవు ఫల పుష్ప భరితమైన వృక్షంలో ఒక కొమ్మవు. నిన్ను వారు నరికితే గాయపడేదా వృక్షమే."

కేప్టెన్ మళ్ళీ తన ప్రశ్నలు ప్రారంభించాడు.

"నీకు తండ్రి ఉన్నాడా?"

"లేదు. చనిపోయాడు."

"అక్క చెల్లెళ్ళు, అన్నదమ్ములూ ఎంద రుంటారు?"

"ఒక్కరూ లేరు."

"పోనీ మీ అమ్మైనా బ్రతికి ఉందా?"

"ఉంది. మా అమ్మ ఉంది."

ఈ చివరి జవాబిస్తున్నపుడా బాలుని కంటిపాపలు కాంతివంతాలయ్యాయి.

కేప్టెన్ తన చేతి కర్రను పైకెత్తి ఆ కర్ర కొన లోని ఉక్కుగోళాన్ని ఆ బాలుని వక్షానికి ఆన్చి అతన్ని తనవెనుకమన్న యువకుని వైపునకు మరల్చాడు ఆ యువకుడో కాగితాన్ని అందుకొని ఆ పిల్లవాని పేరు వ్రాసుకున్నాడు. ఆ కుర్రవాని ముఖం పేలవమై పోయింది.

కేప్టెన్ రెండవ సైనికుని ముఖాన్ని కూడా చూడలేదు. మూడవ వానిని మాత్రం నిశితంగా పరీక్షించాడు. వాక్చాతుర్యం కూడా వలినంత వుంది. మంచి గాయకుడుగా కన్పిస్తున్నాడు. ప్రీతిలోలుడు. గంభీరవదనం. చెవి చుట్టూ వెంట్రుకలు తిరిగిన ముందరి ఉంగరాల జుత్తుతో మధుర గాన లోలత్వాన్ని సూచించే నయనాలతో, నవ్వులు విరిసే పెదవులతో సమ్మోహనంగా కన్పించా డతడు.

"పెళ్ళి కుమారుడులా ఉన్నావేం? పెళ్ళికూతురు ఇంట్లో ఉందనుకొంటాను నీ కోసం కాచుకొని" అన్నాడు కేప్టెన్ ఆ యువకుని చూచి.

"అవునండీ ఉంది."

ఆ యువకుని నయనాలలో రాగం సంతోషంతో ధ్వనించింది.

కేప్టెన్ కర్రను పైకెత్తాడు. వెనుకనున్న యువ కుడు వ్రాశాడు. ఆ యువకుని నీలాల కనుల పాపల అనురాగరాగం అదృశ్యమైపోయింది. చచ్చిపోయింది.

కేప్టెన్ ఆ దీర్ఘ సైనిక శ్రేణినంటి నడిచి పోతున్నాడు ప్రశ్నల వర్షం కురిపిస్తూ. ఒక్కొక్కసారి రెండు మూడు ప్రశ్నల కే వదలిపెడుతున్నాడు. మరొక్కసారి కొందరిని కన్నెత్తియైనా చూడటం లేదు. జవాబివ్వడానికి వ్యవధినివ్వక ఐదారు ప్రశ్న లొక్కసారిగా వేస్తున్నాడు.

కేప్టెన్ అక్కడున్న వారిలో దృఢకాయులను, సౌందర్య వంతులను ఎన్నుకుంటున్నాడనుకున్నాను.

కేప్టెన్ ఆ వరుసలోని చివరి సైనికుని వద్దకు వెళ్ళి పోయాడు. చివరి సారిగా తన చేతి కర్రనెత్తి యిటు తిరిగాడు. అదే తొలి సారి అతని ముఖాన్ని చూడటం. నా హృదయం ఆగిపోయినంత పనయింది.

అతని ముఖంపై చర్మం కనిపించలేదు. కన్నులకు బదులా పుర్రెలో రెండు గోతులు కన్పించాయి. కండలు ఒలిచిన ఎముకల్లా కన్పించే ఆ పొడవైన దవడ పళ్ళతో ఆ ముఖం వికృతంగా వుంది. ఆ సైనికాధి కారి మృత్యువు.

"పదండి పదండి కదనానికి."

ఆ సేనా నివహం కదిలించి. పొగ మంచులో ఆ సేనాధికారిని అనుసరించింది. చూస్తుండగానే ఎత్తైయిన మంచు గట్టుపై ఆ సైనికాధికారి నల్లని ఉత్తరీయం రెపరెపలాడింది.

అనువాదం : సభా

